క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

శేరిలింగంపల్లి: విద్యుత్ మరమ్మతుల కారణంగా గచ్చిబౌలి సబ్ స్టేషన్ పరిధిలో సోమవారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తారానగర్ జి.ఉమారాణి తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలోని సుదర్శన్‌నగర్, డోయన్స్ కాలనీ, ఆలిండ్ కాలనీ, బాపూనగర్, నేతాజీనగర్, గుల్‌మొహర్‌పార్కు కాలనీ, డాక్టర్స్ కాలనీ, నల్లగండ్ల అపర్ణ అపార్ట్‌మెంట్స్ ఏరియాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు.

గచ్చిబౌలి: మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు కొండాపూర్ ఎఈ రాజశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓయూ కాలనీ, గోల్డెన్ తులీప్, జేవీజీ హిల్స్, కాంతివనం, మారుతినగర్, ప్రభుపాద టౌన్‌షిప్, మసీద్‌బండ, కొత్తగూడ విలేజ్, ఆర్‌వి నిరం, ఎస్‌వీసీ అపార్ట్‌మెంట్, కల్లుకాంపౌండ్, శ్రీరాంనగర్ బి, సీ బ్లాక్, వాసెల్ల విల్లాస్, గతమీ ఎన్‌క్లేవ్, కళా జ్యోతి తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

ఏప్రిల్ 8న 'బ్యాండ్ కాన్సర్ట్'



రాయదుర్గం: అనాథలు, వృద్ధులు, అండర్ ప్రివిలేజ్ వారికి సహాయం చేసేందుకు నిధుల సేకరణకు 'స్ట్రీట్ కాజ్', హైదరాబాద్ యూత్ అసెంబ్లీ సంస్థలు ఆదివారం గచ్చిబౌలిలోని ట్రిపుల్‌ఐటీ హైదరాబాద్ క్యాంపస్‌లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏప్రిల్ 8వ తేదీన ఎల్‌బీ స్టేడియంలో ప్రఖ్యాత కళాకారుడు అర్మాన్ మాలిక్, కెప్రిశియో బ్యాండ్ కాన్సర్ట్‌ను ప్రదర్శించాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. ఈ కాన్సర్ట్‌తో వచ్చే నిధులతో సమాజంలోని ఎక్కువ మందికి సహాయం చేయాలని నిర్ణయించారు.

కూకట్‌పల్లిలో బీజేపీ జెండా ఎగరేస్తాం

మోతీనగర్: బబ్బుగూడలో శక్తి కేంద్రం ఇన్‌చార్జి ఎర్ర స్వామి ఆధ్వర్యంలో ప్రజా గోస–బీజేపీ భరోసా స్ట్రీట్ కార్నర్ సమావేశం శనివారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మూసాపేట డివిజన్ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్ పాల్గొని పార్టీలో చేరిన యువకులకు బీజేపీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనన్నారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పతనం మూసాపేట డివిజన్ నుంచే మొదలైందన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోనూ బీజేపీ జెండా ఎగురవేస్తామన్నారు. కార్యక్రమంలో శ్రీధర్‌గౌడ్, లింగ కిరణ్, సురేందర్, లాలయ్యగౌడ్, వేణుగోపాల్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అల్లాపూర్ డివిజన్‌లో..

మోతీనగర్: అర్బన్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు పులిగొల్ల శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం అల్లాపూర్ డివిజన్ తులసినగర్, వివేకానందనగర్‌లలో శక్తి కేంద్రం కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు పన్నాల హరీశ్‌రెడ్డి, కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు, మైనార్టీ అధ్యక్షుడు షాజహాన్ హాజరయ్యారు.

కలుషిత తాగునీటి సమస్యను పరిష్కరించండి

మోతీనగర్: అవంతినగర్ తోటకాలనీలో వారం రోజులుగా కలుషిత తాగునీరు సరఫరా అవుతోందని అసోసియేషన్ నాయకులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు ఆదివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో వాటర్ వర్క్స్ అధికారుల దృష్టికి తీసెకెళ్లగా సమస్యను పరిష్కరించారని, అయితే తిరిగి సమస్య పునరావృతం అవుతుందన్నారు. తాగునీరు, డ్రైనేజీ లైన్లు పక్క పక్కనే ఉండడంతో ఈ పరిస్థితి నెలకొంటుందని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా సమస్యను శాశ్వతంగా పరిష్కరించేలా అధికారులను ఆదేశించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.

నేర పరిశోధనలో సీసీ కెమెరాలు కీలకం

ఆల్విన్‌కాలనీ: నేరస్తులను గుర్తించడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. ఆదివారం ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని వెంకటపాపయ్యనగర్ కాలనీలో అసోసియేషన్ ఆధ్వర్యంలో 3లక్షల 63 వేల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన 24 సీసీ కెమెరాలను స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీసీ కెమెరాల ఏర్పాటుకు కాలనీవాసులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, నేర శోధన, నేర నివారణకు ఎంతగానో తోడ్పడతాయన్నారు. అన్ని కాలనీల్లో స్థానికులు ముందుకువచ్చి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు.

నాలెడ్జ్ సిటీలో వసూళ్ల దందా

- రూ.4 లక్షలు ఇస్తే స్టాల్‌కు అవకాశం
- టీఎస్‌ఐఐసీ అధికారుల కనుసన్నల్లో దందా
- వసూళ్లపై ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఆగ్రహం
- స్ట్రీట్ వెండర్స్ పేరిట వసూళ్లు
- చర్యలు తీసుకుంటామంటున్న అధికారులు


నాలెడ్జ్‌సిటీలోని కోహినూర్ హోటల్ ఎదురుగా వెలిసిన స్టాల్స్

గచ్చిబౌలి: తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్(టీఎస్‌ఐఐసీ) నాలెడ్జ్ సిటీలో కోట్ల రూపాయలు ఖర్చు చేసి మోడల్ రోడ్లను యుద్ధ ప్రాతిపదికన నిర్మిస్తోంది. మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ అన్ని రోడ్లలో ఫుట్‌పాత్‌లతో పాటు సైకిల్ ట్రాక్‌లు ఏర్పాటు చేయాలని టీఎస్‌ఐఐసీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో రాయదుర్గం సర్వే నెంబర్ 83లో నాలెడ్జ్ సిటీలో ఫుట్‌పాత్‌ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఫుట్‌పాత్‌లు ఏర్పాటు చేయాల్సిన చోట వీధి వ్యాపారులు స్థలాన్ని అక్రమించారు. ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసుల సహకారంతో చిరు వ్యాపారాలను తొలగించారు. ఆ తరువాత ఫుట్‌పాత్ నిర్మాణాలు చకచకా జరిగాయి. ఫుట్‌పాత్ నిర్మాణాలు పూర్తయిన తరువాత వ్యాపారాలు చేసుకునేందుకు చిరు వ్యాపారులు ప్రయత్నాలు చేస్తున్నారు.

ఫుట్‌పాత్‌పై వెలిసిన స్టాల్స్

నాలెడ్జ్ సిటీలో కోహినూర్ హోటల్ ఎదురుగా, ఇనార్బిట్ మాల్ ఎదురుగా ఉన్న రోడ్లలో ఫుట్‌పాత్‌ను ఆనుకొని ఇటీవల 20 స్టాల్స్ వెలిశాయి. చాయ్, సిగరెట్, టిఫిన్స్, చాట్, బోజనాలతో వివిధ రకాలు తినుబండాలు అమ్ముతున్నారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో భాగంగా స్ట్రీట్ వెండర్స్ కోసం టీఎస్‌ఐఐసీ నాలెడ్జ్ సిటీలో ఓ ప్రాంతంలో నేలను చదును చేసి ఇచ్చారు. అక్కడకు ఎవరు రావడం లేదని కోహినూర్ హోటల్ ముందున్న ఫుట్‌పాత్ వెంట స్టాల్స్ వేసుకున్నారు. ఫుట్‌పాత్ వెంట సైకిల్ ట్రాక్ నిర్మాణం చేపట్టాల్సి ఉంది. ఇంతలోనే స్ట్రీట్ వెండర్స్ స్టాల్స్ వెలవడం గమనార్హం.

రూ.3 లక్షలు వసూలు

ప్రస్తుతం వెలసిన స్టాల్స్ నుంచి ఓ వ్యక్తి ఒక్కొక్కరి నుంచి రూ.3 లక్షలు వసూలు చేసినట్లు ఆరోపణలున్నాయి. టీఎస్‌ఐఐసీ అధికారులు, ప్రజాప్రతినిధులను తానే మేనేజ్ చేస్తానని, వ్యాపారాలు ఎలాంటి ఢోకా ఉండదని నమ్మించి వసూళ్లకు పాల్పడుతున్నట్లు కొందరు కార్మిక సంఘాల నేతలు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ దృష్టికి తీసుకెళ్లారు. డబ్బులు ఇవ్వని వారిని స్టాల్స్ వేసుకోనివ్వడం లేదని ఫిర్యాదు చేశారు. టీఎస్‌ఐఐసీ కెటాయించిన స్థలంలో కొందరు ఇప్పటికే స్టాల్స్ వేశారు. ఆ స్టాల్స్ ఇద్దరు వ్యక్తులు ఆధీనంలో ఉన్నట్లు తెలుస్తోంది. అక్కడ కూడా వసూళ్లకు తెరలేపే అవకాశం ఉందని స్ట్రీట్ వెండర్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఫుట్‌పాత్ ఆక్రమణలతో ట్రాఫిక్‌కు అంతరాయం

కోహినూర్ హోటల్ ఎదురుగా స్ట్రీట్ వెండర్స్ వేసిన స్టాల్స్‌తో వాహనాల రాకపోకలకు అంతరాయం కల్గుతోంది. ఐటీ కార్యాలయాలు పని చేస్తుండటంతో స్ట్రీట్ ఫుడ్‌కు మంచి డిమాండ్ ఉంది. ఐటీ కారిడార్‌లో ఫుట్ పాత్‌లపై వ్యాపారం చేసే వారి సంఖ్య వందల్లో ఉంటుంది. స్ట్రీట్ ఫుడ్ కోసం వచ్చే వారు కార్లు, బైక్‌లను రోడ్ల పైనే పార్కింగ్ చేస్తున్నారు. కేబుల్ బ్రిడ్జి నుంచి బయోడైవర్సిటీ వైపు వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

కేసులు పెడతాం

నాలెడ్జ్ సిటీలో ఫుట్‌పాత్‌ల వెంట స్టాల్స్ వేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని టీఎస్‌ఐఐసీ సైబరాబాద్ జోనల్ మేనేజర్ శ్రావణ్ కుమార్ హెచ్చరించారు. డబ్బులు వసూలు చేసిన విషయం తన దృష్టికి రాలేదని, వసూళ్లకు పాల్పడే వారిపై కేసు నమోదు చేస్తామన్నారు. మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాలతో ఫుట్ పాత్‌లు, సైకిల్ ట్రాక్ పనులు చేపడుతున్నామని తెలిపారు.

వసూళ్లకు పాల్పడిన వ్యక్తిపై కఠిన చర్యలు

ఫుట్‌పాత్ వ్యాపారుల నుంచి వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఇప్పటికే ఫిర్యాదు అందింది. ఆ వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఫుట్‌పాత్‌పై వ్యాపారాలు చేసి ట్రాఫిక్‌కు ఆటంకం కల్గించవద్దు. చిరు వ్యాపారులు ఎవరికి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదు. డబ్బులు అడిగితే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి. ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంటుంది. అదే క్రమంలో స్ట్రీట్ వెండర్స్‌కు ఎక్కువగానే ఉంటారు. ఎక్కడబడితే అక్కడే వ్యాపారాలు చేసే అవకాశం ఉండదు.

– ఆరెకపూడి గాంధీ, ఎమ్మెల్యే, శేరిలింగంపల్లి


ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో భాగంగా నాలెడ్జ్‌సిటీలో స్టాల్స్


నాలెడ్జ్‌సిటీలో ఎక్కడపడితే అక్కడ వాహనాలు పార్కింగ్ చేసిన దృశ్యం

ప్రతి ఒక్కరూ దైవభక్తిని పెంపొందించుకోవాలి


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న అఖండ కీర్తన నిర్వాహకులు

పటాన్‌చెరు: మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరూ దైవభక్తిని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి అన్నారు. పట్టణంలోని మహంకాళి అమ్మవారి దేవాలయంలో ఏర్పాటు చేసిన 24 గంటల అఖండ హరి కీర్తన కార్యక్రమానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రమోద్ గౌడ్, సంఘం ప్రతినిధులు సందీప్ షా, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర


అమ్మవారిని దర్శించుకోవడానికి హాజరైన భక్తులు

పటాన్‌చెరు టౌన్: శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలు వైభవంగా జరిగాయి. మహంకాళి దేవాలయ సమీపం నుంచి మహిళలు బోనాలతో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వరకు వెళ్లి, అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మహేశ్ మాట్లాడుతూ...జాతర నేపథ్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అలంకరణ చేశారన్నారు. డీఎస్పీ భీంరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ట్రాఫిక్ పోలీసులు ఆలయం వైపునకు వాహనాలు రాకుండా దారి మళ్లించారు.

సిద్ధిఖీనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా బస్వరాజ్


సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన బస్వరాజ్, కమిటీ సభ్యులు

గచ్చిబౌలి: కొండాపూర్ డివిజన్ పరిధిలోని సిద్ధిఖీనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా రెండో సారి కె.బస్వరాజ్ ఎన్నిక య్యారు. ఆదివారం జరిగిన ఎన్నికలలో 608 ఓట్లు పోల్ కాగా 208 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ప్రధాన కార్యదర్శిగా ఎం.గణేష్, కోశాధికారిగా ఎస్.రాము ఎన్నికయ్యారు. బస్తీలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తానని బస్వరాజ్ పేర్కొన్నారు.

ఘనంగా మూల వెంకటేష్‌గౌడ్ జన్మదిన వేడుకలు


వ్యాపారవేత్త మూల వెంకటేష్‌గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న శ్రేయోభిలాషులు

గచ్చిబౌలి: ప్రముఖ వ్యాపారవేత్త మూల వెంకటేష్‌గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా ఆదివారం నిర్వహించారు. టెలికామ్‌నగర్‌లోని ఆయన నివాసం సందడిగా మారింది. పలువురు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, వ్యాపార, వాణిజ్య వేత్తలు, స్నేహితులు, బంధువులు ఉదయం నుంచీ ఆయన నివాసానికి వస్తూ శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను కలిసినవారిలో నాయకులు యాదగిరిగౌడ్, శ్రీనుపటేల్, బాలరాజ్ గురుస్వామి, గోపాల్‌గౌడ్, యాదగిరిగౌడ్, ఆలకుంట శ్రీరాములు,జైహింద్, దయానంద్‌రావు, జంగంగౌడ్, కృష్ణగౌడ్, సుధాకర్‌యాదవ్, సాయిశ్రీనివాస్‌గౌడ్, వెంకటన్న, ఎస్ రాజుగౌడ్, విష్ణుగౌడ్, వెంకటేష్‌గౌడ్, శ్రీధర్‌గౌడ్, ప్రభుదాస్, మొహియుద్దీన్, శ్రీనివాస్‌గౌడ్, విఠల్‌గౌడ్, వాసుగౌడ్, శ్రీనివాస్, లింగంగౌడ్, రాకేష్‌గౌడ్, నరేష్‌గౌడ్, శ్రీధర్‌గౌడ్,నర్సింహ్మగౌడ్, విజయభాస్కర్‌రెడ్డి, శంకర్‌లాల్‌నాయక్,నరేందర్‌గౌడ్,హరిశంకర్‌గౌడ్, తరుణ్ గౌడ్, కేసరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రశాంతత

పటాన్‌చెరు టౌన్: ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రశాంతత లభిస్తుందని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం భానూర్‌లోని శివాలయంలో జరిగిన శివపార్వతుల కల్యాణానికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు నీలం మధును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి శివ, సాగర్, సతీష్, మల్లేశం, మహేష్, వెంకటేశం, రాకేష్ గౌడ్, శ్రీనివాస్, నర్సింహా రెడ్డి, శ్రీకాంత్, ఎన్‌ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


నీలంమధును సన్మానించిన నిర్వాహకులు

ప్రతి ఒక్కరికీ శారీరక శ్రమ ఎంతో అవసరం


విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ

హఫీజ్‌పేట్ : జీవితంలో ప్రతి ఒక్కరికీ శారీరక శ్రమ ఎంతో అవసరమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ పేర్కొన్నారు. ఆదివారం మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాతృశ్రీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 5కె రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాతృశ్రీనగర్ శ్రీనగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 5కె రన్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అనిల్ కుమార్ కావూరి, కార్యదర్శి నాగరాజు, గౌరవ అధ్యక్షులు కన్నయ్య నాయుడు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదు

మియాపూర్ : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డికాలనీ, రాజీవ్‌గృహకల్పలో ప్రజాగోస – బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా శక్తికేంద్రాల కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు రవికుమార్ యాదవ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ... నియోజకవర్గంలో భిక్షపతి యాదవ్ ఎమ్మెల్యే హయంలో జరిగే అభివృద్ధే తప్ప.. ఇప్పుడు ప్రస్తుత ఎమ్మెల్యే చేసింది ఏమిలేదన్నారు. మౌళిక సదుపాయాల కల్పనలో ఎమ్మెల్యే, కార్పొరేటర్ విఫలమయ్యారని, చెరువుల సుందరీకరణ అధికార పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు చెరువుల సుందరీకరణ పేరుతో కబ్జాలు చేస్తున్నారని ఆరోపించారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

కుప్ప కూలిన భవనం..తృటిలో తప్పిన ప్రమాదం

గచ్చిబౌలి: పాత భవనాన్ని కూల్చివేస్తుండగా ఒక్క సారిగా స్లాబ్ కుప్పకూలింది. అదృష్టవశాత్తు ఎవరికీ ఏమీ కాకపోవడంతో తృటిలో భారీ ప్రమాదం తప్పింది. కొండాపూర్‌లో ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న ఓ పాత నిర్మాణాన్ని ఆదివారం కూల్చివేస్తున్నారు. ఒక్కసారిగా బాల్కాని స్లాబ్ పడటంతో అక్కడ పని చేసే వారు పరుగులు తీశారు. ప్రధాన రహదారిపై సరైన జాగ్రత్తలు తీసుకోకుండా కూల్చివేతలు చేస్తున్నారని స్థానికులు ట్విట్టర్‌లో పోస్ట్ చేయడంతో జీహెచ్‌ఎంసీ చందానగర్ సర్కిల్ సిబ్బంది, డీఆర్‌ఎఫ్ బృందాలు ఘటనా స్థలాన్ని పరిశీలించాయి. కూల్చివేతలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారులు ఆదేశించినట్లు తెలిసింది.


కొండాపూర్ ప్రధాన రహదారి వద్ద కుప్పకూలిన స్లాబ్

పర్యావరణంలో వస్తున్న మార్పులతోనే అనేక వ్యాధులు

శేరిలింగంపల్లి: మారిన జీవనశైలిలో పర్యావరణంలో వస్తున్న అనేక మార్పుల వల్ల అనేక వ్యాధులకు ప్రజలు గురవుతున్నారని వైద్యులు స్పష్టం చేశారు. శేరిలింగంపల్లి డివిజన్ హుడా ట్రేడ్ సెంటర్‌లోని శ్రీసీతారామంజనేయ దేవాలయం ఆవరణలో సిటిజన్ ఆస్పత్రి, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జనరల్ ఫిజీషియన్ డాక్టర్ రాహుల్, డెంటల్ డాక్టర్ షబ్బీర్, ఈఎన్‌టీ డాక్టర్ అంజద్, నేత్రవైద్యులు డాక్టర్ వైదేహి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం కావున కొన్ని జాగ్రత్తలు తీసుకున్నచో మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ నిత్యం వ్యాయామం, మెడిటేషన్, యోగ, ధ్యానం, నడక మొదలైనవి కనీసం 40 నిమిషాల పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ టి రామస్వామియాదవ్, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు శ్రీరామచంద్ర మూర్తి,శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.


హుడాట్రేడ్‌సెంటర్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన దృశ్యం

జాతీయస్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపిక

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూరు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఆవరణలో ఆదివారం 42వ సీనియర్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ పోటీలను నిర్వహించారు. మార్చిలో గుజరాత్‌లో జరగనున్న జాతీయస్థాయి ఆర్చరీ ఛాంపియన్ షిప్‌కు తెలంగాణ నుంచి 24 మంది క్రీడాకారులు ఎంపికయ్యారు. ఈ పోటీలను ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ సి.జె. వసంత ప్రారంభించారు.

'భట్రాజులు అన్ని రంగాల్లో రాణించాలి'

ఆల్విన్‌కాలనీ: బొల్లేపల్లి సీతారామరాజు ఆధ్వర్యంలో భట్రాజు కులస్థుల సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి బీజేపీ సీనియర్ నాయకుడు రవికుమార్‌యాదవ్ హాజరై మాట్లాడుతూ.. భట్రాజులు అన్ని రంగాల్లో రాణించాలని, వారు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని సూచించారు. భట్రాజులకు అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వ్యాసబట్టు వెంకటరమణ, బిరుదరాజు రామరాజు, గోవిందరాజు, నరహరిరాజు, నారాయణరాజు, సాయిరాజు తదితరులు పాల్గొన్నారు.

జెన్ నెక్ట్స్ పాఠశాల వార్షికోత్సవం

మోతీనగర్: విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహా బేగం అన్నారు. ఆదివారం డివిజన్ పరిధిలోని చంద్రాగార్డెన్స్‌లో జెన్ నెక్ట్స్ స్కూల్ 5వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్పొరేటర్ సబిహా బేగం మాట్లాడుతూ.. అనతి కాలంలోనే పాఠశాల అభివృద్ధి చెందడం సంతోషించదగిన విషయమన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ బి.శ్రీలత, సీఈఓ బి.జితేంద్ర, మేనేజింగ్ డైరెక్టర్ సీహెచ్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

పీఏనగర్‌లో శక్తికేంద్రాల కార్నర్ సమావేశం


పీఏనగర్‌లో శక్తికేంద్రాల సమావేశంలో బీజేపీ నాయకులు

మియాపూర్: చందానగర్ డివిజన్ పరిధిలోని పీఏనగర్‌లో శక్తికేంద్రాల ఇంచార్జ్ వెంకటేష్ ఆధ్వర్యంలో శక్తి కేంద్రాల కార్నర్ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి శేరిలింగంపల్లి అసెంబ్లీ కన్వీనర్ రాఘవేందర్‌రావు, రాష్ట్ర నాయకులు కసిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి హాజరై మాట్లాడుతూ... అధికార పార్టీ నాయకులు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో చెరువులు, ప్రభుత్వ భూములు, పార్కులు, స్మశాన వాటికలను కూడా వదలకుండా అధికారుల అండతో కబ్జా చేస్తున్నారని, రాబోయే కాలంలో ప్రజా అవసరాలకు గజం భూమి కూడా లేకుండా కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సింధూరెడ్డి, చందర్‌రావు, గౌస్, రాధిక, నర్సింహ్మారావు, సోనుయాదవ్, వెంకట్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.